RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG

మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం 04 నవంబర్ 2024

Digital Edition



# రైతులకు సంచులు పంపే తెలివి లేదా?

మన సాక్షి గొంతుక డెస్క్ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసంచేసిందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. ఇదే సమయంలో సీఎం రేవంత్ రైతులను నట్టేట ముంచారు. రాష్ట్రంలో రైతుల వడ్లు కొనే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, రైతులకు బోనస్ ఇవ్వరు.. రైతుబంధు ఇవ్వరు అని ఘాటు విమర్శలు చేశారు.మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలకు పని తక్కువ.. కోతలు ఎక్కువ. రైతులకు సంచులు పంపే తెలివి లేదా?. హైదరాబాద్లో కూర్చోవడం కాదు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. సీఎం రేవంత్ ఒక్కసారైనా ధాన్యం కొనుగోళ్లపై రివ్యూ చేశారా?. రైతులను నట్టేట ముంచిన వ్యక్తి రేవంత్ రెడ్డి. రాష్ట్రంలో రైతులకు రైతుబంధు లేదు.. వడ్లకు బోనస్ లేదు. తెలంగాణలో వడ్లు కొనే దిక్కు లేదు. ముఖ్యమంత్రి క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకోవాలి. 30 శాతం వడ్లు దళారులు కొన్నారు. ఎలక్షన్ కన్నా ముందు రైతు ఓట్లు అన్ని నాకే కావాలన్నారు. నెల రోజులైనా సంచులు ఇవ్వలేదు. చాలా జిల్లాలో రైతులు ధర్నాలు చేస్తున్నారు.రుణ మాఫీకి 31 రకాల కోతలు పెట్టిన వ్యక్తి రేవంత్. లక్షా 50వేల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారు కానీ.. రైతులకు బోనస్ ఇవ్వరు. అకాల వర్షాల కారణంగా చాలా చోట్ల వడ్లు తడిసిపోయాయి. తడిచిన వడ్లు మీరు కొనరు. కలెకర్లు అక్కడికి రారు.. మీ మంత్రులు అటువైపు కూడా చూడరు. దీనిపై ముఖ్యమంత్రి వెంటనే రివ్యూ చేయాలి. రైస్ మిల్లరతో చర్చలు చేయాలి. రైతులకు ఇబ్బంది రాకుండా చూడాలని డిమాండ్ చేశారు.

# వందే భారత్ రైలు పై రాళ్ల దాడి

మన సాక్షి గొంతుక డెస్క్ వందే భారత్ రైలులో ఢిల్లీ నుంచి కాన్పూర్ వెళ్తుండగా ఉదయం 7.12 గంటలకు రైలు బులంద్షర్ జిల్లాలోని కమల్పూర్ స్టేషనన్ను దాటగానే, బయటి నుండి గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ళు విసిరారని, దీంతో తన ముందు సీట్లలో కూర్చున్న ప్రయాణికుడి పక్కన కిటికీ అద్దాలు పగిలిపోయాయని..వందే భారత్ రైలు కిటికీ అద్దం పగిలిన ఫోటోను చంద్రశేఖర్ ఆజాద్ ఎక్స్లో పోస్టు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడమే కాకుండా, ప్రయాణికుల భద్రతకు సంబంధించినదని ఎంపీ పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించలేమని, ప్రతి ఒక్కరూ ఈ ఘటనలను ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఇటీవల కాలంలో రైళ్లపై రాళ్ల దాడికి సంబంధించిన గణంకాలను ఆయన ఎక్స్లో పంచుకున్నారు. 2022లో దాదాపు 1500కు పైగా ఇలాంటి ఘటనలు జరిగాయన్నారు. దీంతో రైల్వే శాఖకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి సంఘటనలు పదే పదే ఎందుకు జరుగుతున్నాయో ఆలోచించాలన్నారు. రైళ్లపై రాళ్లు రువ్వడం వల్ల ఆస్తి నష్టం జరగడమే కాకుండా ప్రయాణికులకు ప్రాణాపాయం జరుగుతుందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు.




# ప్రేమ, ఆప్యాయతతో రాజకీయం చేద్దాం

మన సాక్షి గొంతుక డెస్క్ సోదరి ప్రియాంకకు మద్దతుగా వయనాడ్లోని మనంతవడిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ప్రసంగించిన రాహుల్.. తమ తండ్రి హత్య కేసులో దోషిని (నళినిని ఉద్దేశిస్తూ) కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక అని కొనియాడారు.భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం దేశంలో ప్రధాన పోరాటమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కోపంతోనో ద్వేషంతోనో రాజ్యాంగం రాయలేదని, వినయం, ఆప్యాయతతో రాశారన్నారు. సోదరి ప్రియాంకకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వయనాడ్లోని మనంతవడిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో ప్రసంగించిన రాహుల్.. తమ తండ్రి హత్య కేసులో దోషిని (నళినిని ఉద్దేశిస్తూ) కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక అని కొనియాడారు.



వయనాడ్లో జరుగుతున్న ఎన్నిక ప్రేమ, ద్వేషాల మడు జరుగుతోన్న పోరాటమన్నారు."మా నాన్న (రాజీవ్ గాంధీ) హత్యకేసులో దోషిగా తేలిన వ్యక్తిని కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంకా గాంధీ. నళినిని కలిసిన తర్వాత నా దగ్గరకు వచ్చిన ప్రియాంక ఎంతో భావోద్వేగానికి గురయ్యింది. అంతేకాదు, ఆమెను చూస్తే బాధేసినట్లు చెప్పింది" అని రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ప్రియాంకను సోదరిగా పొందడం తన అదృష్టమని, ఇప్పుడు వయనాడ్లో విజయం సాధిస్తే అత్యుత్తమ ఎంపీగాను ఉంటారని చెప్పారు.దేశంలో ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం జరుగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ద్వేషంతోనో, కోపంతోనే రాజ్యాంగాన్ని రాయలేదని.. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడి, ఏళ్లపాటు జైళ్లలో గడిపిన వారు వినయంతో, ప్రేమతో దీనిని రాశారన్నారు. అందుకే మనకు కావాల్సింది ద్వేషపూరిత రాజకీయాలు కాదని, ప్రేమ, ఆప్యాయతతో కూడిన రాజకీయాలు అవసరమన్నారు.



# చిన్నారిపై అఘాయిత్యం బాధేసింది 10 లక్షల చెక్కును అందించిన హోంమంత్రి అనిత

మన సాక్షి గొంతుక డెస్క్ తిరుపతి జిల్లా వడమాలపేటలో హత్యకు గురైన చిన్నారితల్లిదండ్రులను హోంమంత్రి వంగలపూడిఅనితపరామర్శించారు. అనంతరం వారికి.. పది లక్షల చెక్కునుఅందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. చిన్నారిపైఅఘాయిత్యం బాదేసింది.. చాక్లెట్ కొనిస్తానని అత్యాచారం చేసిహత్య చేయడం మరింత బాధించిందని తెలిపారు. అలిమేలుమంగాపురం ఘటన సభ్యసమాజాన్ని తలదించుకునేలాచేస్తోంది.. చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగాఆదుకుంటుందని అన్నారు. చిన్నారి కుటుంబానికి సొంతఇంటిని నిర్మించి ఇస్తామని హోంమంత్రి పేర్కొన్నారు. ఘటనజరిగిన తరువాత నిందితుడిని వెంటనే అరెస్ట్ చేశాం..పోలీసులు వెంటనే స్పందించారు.. మద్యం మత్తులో నిందితుడుదారుణానికి ఒడిగట్టాడని అన్నారు.బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం.. ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పచెబుతాం.. మూడు నెలల్లో నిందితుడిని శిక్షిస్తామని హోంమంత్రి తెలిపారు.బాలికపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం.. ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పచెబుతాం.. మూడు నెలల్లో నిందితుడిని శిక్షిస్తామని హోంమంత్రి తెలిపారు. గత ఐదేళ్ళలో పోలీసు వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసింది.. ఈ ఘటనను రాజకీయం చేయడం విడ్డూరం అని దుయ్యబట్టారు. ఎక్కడ ఘటన జరిగినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తోంది.. చిన్నపిల్లల మరణాల్ని వైసీపీ రాజకీయం చేయడం బాధాకరం అని పేర్కొన్నారు. ప్రభుత్వంపై బురద చల్లొద్దు.. క్రైం రికార్డు చూస్తే గత ఐదేళ్ళలో ఎన్నో ఘటనలు జరిగాయి.. పులివెందులలో మహిళపై అత్యాచారం జరిగితే జగన్ ఎందుకు నిందితుడిని శిక్షించలేదని ప్రశ్నించారు.

### తోకల మురళీకృష్ణశంషాబాద్ 8వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ

# ఎస్సీకి వినతి పత్రం అందజేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ

ముఖ్యమైన సమస్యలు–:

1. దస్తగిరి ఇంటి దగ్గర ఉన్న విరిగిన కరెంటు స్తంభాన్ని మార్చాలి.
2. బృందావన్ టౌన్ షిప్ లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు అవసరం.
3. రోడ్డు మీద అడ్డంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను తీసివేయాలి.
4. ఎనిమిదో వార్డులో నూతనంగా పది కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలి. 5. ఎనిమిదో వార్డులో వోల్టేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలి.

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో ప్రజలు తీవ్ర విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆదివారం విద్యుత్ ఎస్ఈ, డిఈ, ఏఈ గారికి విద్యుత్ సమస్యల గురించి చర్చించిన యువ నాయకులు, ముఖ్యంగా తోకల మురళీకృష్ణ, పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. మురళీకృష్ణ మాట్లాడుతూ, వోల్టేజ్ తేడాల కారణంగా రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాలు దెబ్బతింటున్నాయని, విద్యుత్ తీగలు నివాసాలకు అతి దగ్గరగా ఉండటం వలన ప్రాణపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా, పోచమ్మ బస్తీలోని దస్తగిరి ఇంటి దగ్గర ఉన్న కరెంటు పోల్ విరిగిపోయి ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రమాదానికి దారితీయవచ్చు. అదే విధంగా, పోచమ్మ బస్తీ, సంజయ్ వాడ, మొయిన్ మల్ల, బృందావన్ టౌన్ షిప్ మరియు ఇతర ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సంజయ్ వాడలో ఉన్న పురాతన విద్యుత్ వైర్లు లోవల్టేజ్ సమస్యలకు దారితీయవుతున్నాయి. అందుకే నూతన వైరింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. మురళీకృష్ణ ఎనిమిదో వార్డులో 10 కొత్త కరెంటు పోల్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా, శంషాబాద్ బస్ స్టాప్ నుండి ఓల్డ్ పీఎస్ వెళ్ళే రహదారిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉందని వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను రహదారి నుండి పక్కకు మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగింది.












### మారెపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ప్రాథమిక సహకార

## పరపతి సంఘం కొత్తపల్లి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం : ప్రాథమిక సహకార పరపతి సంఘం కొత్తపల్లి ఆధ్వర్యంలో మారెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంకొత్త పల్లి పాక్స్‌చైర్మన్‌రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించినరిక్కల మసూద్ రెడ్డి వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్లు కుందూరు శ్రీనివాస్ రెడ్డి గాదపాకనాగయ్య కోపరేటివ్‌బ్యాంక్‌కే జె ఆర్ సేవాదళ్ మారం శ్రీనివాస్ రెడ్డి అనుముల గ్రామం నాగార్జునసాగర్ నియోజకవర్గం రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మొదలుకు వారు పాల్గొన్నారుు







### సామాజికవేత్త,రక్తదాన సందానకర్త,

## ప్రాణదాత కటుకం గణేష్ కు

### జాతీయసేవా రత్న2024 అవార్డుపురస్కారం

మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి నవంబర్ 3:

అంజలి మీడియా గ్రూప్ అందరి టీవీ పదవ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొనికాకతీయమహానంది2024అవార్డులప్రధానోత్సవంపేరిటహన్మకొండలోశని



వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు జాతీయ సేవా రత్న–2024 అవార్డుతో అంజలి మీడియా గ్రూప్ %ఒ% ఫౌండేషన్, చైర్మన్ కామిశెట్టి రాజు చేతుల మీదుగా సత్కరించి అవార్డు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా అంజలి మీడియా చైర్మెన్ కామిశెట్టి రాజు, ఆర్గనైజర్ కూచన నాగజ్యోతి లు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు రక్తదానం చేయించడంలో ముందంజలో ఉంటున్న కటుకం గణేష్ ను గుర్తించి అవార్డుతో సత్కరించడం జరిగిందని వారు తెలిపారు. అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడ వచ్చునని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు పేర్కొన్నారు.

# నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు లాంచి ప్రయాణం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గం పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ఎదురుచూస్తున్న నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం వరకు బోటు ప్రయాణాన్ని కార్తిక మాసం తొలిరోజు తెలంగాణ పర్యాటక శాఖ ప్రారంభించింది. గత ఐదేళ్లుగా ప్రణాళికలు వేసినప్పటికీ. సాగర్‌లో సరైన స్థాయిలో నీరు లేకపోవడం, కరోనా మహమ్మారి తదితర కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానదిలో శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్ వరకు గరిష్ఠ స్థాయిలో నీటి లభ్యత ఉంది. దీంతో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లాంచీ ప్రయాణాన్ని ప్రారంభించింది. దాదాపు 120 కిలోమీటర్ల దూరం ఉండే ఈ ప్రయాణానికి మొదటి రోజు రాష్ట్రంతోపాటు పరిసర ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చారు. నాగార్జున సాగర్ నుంచి నందికొండ మీదుగా ఏలేశ్వరం, సలేశ్వరం, తూర్పు కనుమలు, నల్లమల అటవీ ప్రాంత అందాలను వీక్షించేలా లాంచీ ప్రయాణానికి పర్యాటక శాఖ శ్రీకారం చుట్టింది. మరొక మార్గంలో నాగర్ కర్నూల్ జిల్లా సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ సేవలను కూడా పర్యాటకాభివృద్ధి సంస్థ అందుబాటులోకి తీసుకొచ్చింది. కొల్లాపూర్ మండలం సోమశిల తీరంలో 120 మంది ప్రయాణించేలా ఏసీ లాంచీని అధికారులు ఇవాళ ప్రారంభించారు. అక్కణ్నుంచి శ్రీశైలం వరకు 120 కిలోమీటర్ల మేర 7 గంటలపాటు ఈ ప్రయాణం ఉంటుంది. లాంచీ ప్రయాణానికి పెద్దలకు రూ. 2000 వేలు, పిల్లలకు రూ. 1,600గా టికెట్ ధరలు నిర్ణయించారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీటి మట్టం 575 అడుగులు ఉన్నంత వరకు, ప్రయాణికుల రద్దీని బట్టి శ్రీశైలానికి లాంచీలు నడపనున్నట్లు పర్యాటకాభివృద్ధి సంస్థ తెలిపింది.



# ఇండ్లు లేని పేదలకు ఇల్లు నిర్మించాలిఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం


మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:

ఇండ్లు లేని పేదలకు ఇల్లు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. మండలంలో ఉన్న పలు గ్రామాల్లో ఇండ్లు లేని పేదలకు ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడవికేశ్వపుర్ గ్రామ సీపీఎం పార్టీ ముఖ్య నాయకులతో వారు సమావేశం అయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రజా సమస్యకు పరిష్కారం చూపడంలో విఫల%శీ% అయ్యిందన్నారు. గ్రామంలో ఇండ్ల స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు ఇస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం సరైంది కాదని, ఇండ్ల స్థలం ఉన్న లేకపోయినా అర్హులకు అందరికీ నిర్మించాలన్నారు. ఇండ్లు లేని పేదలకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో పర్యటన చేసి లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు లబ్దిదారుల జాబితా సిద్ధం ఉందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అదే విధంగా ఇల్లు లేని వారికి ఇల్లు ఇప్పిస్తాం అని డబ్బులు వసూలు చేసే ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి అధికారులు స్పందించి విష ప్రచారం ని తిప్పికొట్టాలని అన్నారు. లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలన్నారు. ప్రజలకు పారదర్శకంగా లబ్ది చేకూరకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉత్కూరి సారయ్య, గూడూరు కరుణాకర్, కన్నెబోయిన బాలరాజు, పోత్కనురి చారి, శివరాజ్, సారయ్య, అజ్మీరా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ ను ఆశ్రయించిన సందీప్తి

మన సాక్షి గొంతుక / వికారాబాద్ – శారీరకంగా మరియు మానసికంగా హింసించడముతో బాధపడుతున్న ఓ మహిళ, ఏం సందీప్తి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీకి పండితమైనది. ఆమె అత్తమామలు మరియు చిన్నమామలు తనపై అనేక రకాలుగా నష్టాలను కలిగించడంపై నిరసన వ్యక్తం చేస్తూ, అనేక సందర్భాల్లో ఆమెను బ్లేమ్ చేస్తూ కాలయాపన చేస్తున్నారని వెల్లడించింది. వికారాబాద్‌కు చెందిన ఈ మహిళ, రోజుకు తన పిల్లలకు సమాధానం చెప్పలేక మానసికంగా కృంగిపోతున్నానని తెలిపింది. దీంతో, ఆమె శనివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీని ఆశ్రయించింది. సందీప్తి తన పిల్లల పరిస్థితి కూడా బాగోలేదని, అత్తమామలు టీచర్స్ అయినా కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఆమె న్యాయం కోసం నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్, సీ టీం మరియు మహిళా సంఘాలను, కుటుంబ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్, మహబూబాబాద్ జిల్లా రామరాజు, యాకయ్య, శ్రీరామ్ నవీన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**

రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా, ఆదివారం ఉదయం ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి గారి నివాసంలో మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రజల సమస్యలు, ప్రభుత్వ పథకాలు మరియు అవగాహన వంటి అంశాలను సమర్థంగా చర్చించారు.ముఖ్యమంత్రి, స్థానిక అభివృద్ధి





కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా రాజేంద్రనగర్ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ సమస్యలు, అభివృద్ధి పథకాలను చర్చించి, వాటి పరిష్కారానికి సరైన మార్గదర్శకాలు అందించబడతాయని నమ్మకం వ్యక్తం చేశారు.

# బీసీ గర్జన వాల్ పోస్టర్ విడుదల

## బీసీ గర్జన సభను విజయవంతం చేయండి

**మన సాక్షి గొంతుక న్యూస్**

మహమ్మదాబాద్ నవంబర్ 3మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఈనెల 5న బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని బిసి మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభాకర్ కోరారు. బీసీ గర్జన వాల్ పోస్టర్ ను మహమ్మదాబాద్ మండలం నంచర్ల ఎక్స్ రోడ్ లో ఆదివారం ఆరెకటిక నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సభను మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా






వ్యాప్తంగా బీసీ జనగణన సందర్భంగా జిల్లాకు వస్తున్న బీసీ కమిషన్ కు నివేదిక ఇచ్చేందుకు ఈ గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఆరెకటిక ఉమ్మడి గండీడ్ మండల నాయకులు జే. వీరాజీ ,హెచ్. వెంకటేష్, కే. శంకర్ జి, రాజు,జే.బాల్ రామ్ జీ,జే.హరిలాల్ జి, హెచ్ పవన్, హెచ్ శ్రీనివాస్ మండల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్ ఐ మధును

## మర్యాదపూర్వకంగా కలిసిన

## గౌడ సంఘం నాయకులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ గుర్రంపోడు:**

గుర్రంపోడు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి మధును



ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల గౌడ సంఘం నాయకులు గాలి కొండలు గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు ఐతగోని వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రావుల సైదులు(ఆర్.ఎస్) గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గుర్రంపోడు గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి వద్దెగోని రాంబాబు గౌడ్,చిట్ల విఘ్నేష్ గౌడ్,కప్పల సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి వరకు కొత్త సర్పంచులు, పేదలకు ప్రధమ ప్రాధాన్యత

మన సాక్షి గొంతుక /నవంబర్ 20వ తేదీ నాటికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల తొలి జాబితా సిద్ధమవుతుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. నవంబర్ 6 నుంచి గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభిస్తామని, ఇందిరమ్మ కమిటీలు ఈ జాబితాను తుది ప్రక్రియలో నిర్ణయిస్తాయని తెలిపారు.నాలుగు విడతల్లో రూ.5 లక్షలుఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం రూ.5 లక్షలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ఈ నిధులను నాలుగు విడతల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నామని, నిర్మాణం ప్రారంభం, బేస్‌మెంట్, స్లాబ్ లెవల్ మరియు పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు.రేషన్ కార్డు తప్పనిసరి కాదని, స్మార్ట్ కార్డుల ప్రామాణికతఇందిరమ్మ ఇండ్లకు రేషన్ కార్డు అవసరం లేదని, త్వరలో రానున్న స్మార్ట్ కార్డులను ప్రామాణికంగా పరిగణిస్తామని మంత్రి వివరించారు.సీఎంగా నాలుగేండ్లు రేవంత్ రెడ్డిరాష్ట్రంలో రేవంత్ రెడ్డి సీఎంగా ఇంకా నాలుగేండ్లు కొనసాగుతారని, ఆ తరువాత ఐదేండ్ల సారథ్యంపై నిర్ణయం ఏఐసీసీ తీసుకుంటుందని మంత్రి పొంగులేటి చెప్పారు.నందనవనం, మంకాల్ ఇండ్ల సమస్య పరిష్కారం16 శాఖల సన్నద్ధతతో, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ బాధ్యతలు చేపట్టనున్నట్లు మంత్రి ప్రకటించారు. అలాగే, నందనవనం మరియు మంకాల్ ఇండ్ల సమస్యలను త్వరలోపరిష్కరించనున్నట్లు తెలిపారు.ప్రత్యేక యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపికఅన్ని వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా పరిశీలించి, ఆధార్ వంటి వివరాలను పొందుపరచి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు




వెల్లడించారు.ఈ విధంగా, ప్రభుత్వం కొత్త సర్పంచుల నియామకాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రణాళికలు, మరియు ఇతర ముఖ్యమైన అంచనాలు గురించి స్పష్టతనిచ్చింది.

## ప్రమాదకరంగా....ముత్యంపేట -కొండగట్టు

# రోడ్డు దుమ్ము, దూళితో పర్యావరణం పై ప్రభావం పడుతుందాంటున్న ప్రజలు...

మన సాక్షి గొంతుక /మల్యాల ప్రతినిధి



మల్యాల మండలం ముత్యంపేట – కొండగట్టు రోడ్డు లారీలు, టిప్పర్ల వల్ల వరద కాలువ బిడ్జి నుండి మొదలు కొని రోడ్డుకి ఇరు వైపులా చెడిపోయి గుంతలు పడి, దుమ్ము దూళి వల్ల పర్యావరణం పై ప్రభావంతో పాటు ప్రమాదకంగా మారి ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయపడుతున్నట్లు వాహన దారులంటున్నారు .ఈ దారి లో ప్రయాణించాలంటే, ప్రయాణికులు,వాహన దారులు, నిత్యం కొండగట్టు కు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.దాంతో పాటు వాహనాలు చెడిపోయి ఖర్చుల పలవుతున్నమని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి



# గండీడ్, మహమ్మదాబాద్ మండలాలకు మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం

మన సాక్షి గొంతుక న్యూస్

గండీడమహమ్మదాబాద్ నవంబర్ 3

మహబూబ్ నగర్ నుండి చించోలి వరకు ఎన్ హెచ్ 167 రోడ్డువిస్తరణ పనులు జరుగుతుండడంతో మిషన్ భగీరథ పైపులు షిఫ్టింగ్ లోభాగంగా నంచర్ల గేటు చౌరస్తా దగ్గర 250 ఎం ఎం డి ఐ మరియు 160 ఎంఎం హెచ్ డి పి ఈ పైప్ లైన్ షిఫ్ట్ చేయడం జరుగుతుంది కావున గండీడ్ మండల పరిధిలో ఉన్న 33గ్రామాలకు మరియు మహమ్మదాబాద్ మండల పరిధిలోని ఐదు గ్రామాల కు మిషన్ భగీరథ నీరు సోమవారం మధ్యాహ్నం నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు నీటి సరఫరా అంతరాయం కలుగుతుంది కావున మండల ప్రజలు ఇట్టి జరుగుతున్న పనులకు పూర్తిగా సహకరించాలని వికారాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చలమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు

# జూవెలర్స్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శరణ్య జూవెలర్స్ షాప్ ను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా షాప్ యజమాని కూరెళ్ల బిక్షపతి చారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా ని షాప్ యజమాని దంపతులు ఘనంగా శాలువాతో సన్మానించారు.



# మన సాక్షి గొంతుక-"కవి శీర్షిక"



"బాల శతకం

రంగారెడ్డి జిల్లా బ్యూరో

రామ రామ రామ రాజీవ లోచనా
ధీర వీర శూర దాన శీల
రాక్షస సంహార ధర్మ రూప
తేజ నన్ను తట్టి ముందు నడుపు మయ్య!

నాదు జీవన యాత్ర నందున
గన్న సత్య వాక్కు లేమో
సరిగ దెల్ప పలుక దలచి
నేను పలికితి శతకము
ఆట వెలది యందు అందము అలరగ

పాత కాల మందు పల్లెల యందున
పాప భీతి నీతి ప్రేమ దయము
అన్నియు మెండుగ చూడ యయ్యె
గాద! వినుము బాల నీవు వినయ శీల

పల్లెల యందు కూడ బాగుగా చదివి
దూర దేశ ములకు తరలి
నేడు తల్లి తండ్రియు ముదము
తోడ ఉండిరి
వినుము బాల నీవు వినయ శీల

(గుబ్బ బాలస్వామి), కవి, కాకతీయ యూనివర్సిటీ, మాజీ కెమిస్ట్రీ ప్రొఫెసర్

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, గ్రామ యూత్ అధ్యక్షుడు రామగళ్ళ సంతోష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటివిద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెల్లి అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఆధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యకురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, చిన్నరామన్ చెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి,మండల యూత్ నాయకుడు ఎద్దు హరీష్, బోయిని కొండస్వామి, గుర్రపు బాలరాజు,దిడీగా రమేష్, జ్యోతి భాస్కర్, ఉప అధ్యక్షులు బెజగాం నరేష్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మనుపటి నర్సిములు, గ్రామ మహిళా అధ్యక్షురాలు గుల్ల పల్లి ఊర్మిళ, జనగామ జిల్లా కళాకారులు కళ్లెం శైలజ, నూనెముంతలా బాపూగౌడ్, కసాల నరసింహ చారీ, మంగంపల్లి శ్రీనివాస్, కసాల కర్ణాకర్, కంత్రి యాదయ్య, గాదెపాక వెంకటనర్సయ్య, యవల్ల బాలరాజు, గ్రామస్తులు రామగళ్ల ఎల్లయ్య, గాదెపాక లక్ష్మయ, కంత్రి మల్లేష్, యవల్ల అంజనకుమార్, తుర్కపల్లి భాను, కంత్రి అనిల్ కళ్లెం నవీన్, చింతల కర్ణాకర్, మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీ ఎన్నిక





మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ మండల కమిటినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బచ్చన్నపేట ఎమ్మార్పీఎస్ మండల కమిటీఅధ్యక్షులుగా శ్రీపతి ప్రశాంత్ మాదిగ,ప్రధాన కార్యదర్శికొమ్ము రమేష్ మాదిగ ఉపాధ్యక్షులు,చెల్లపురం శ్రీకాంత్ మాదిగ,బచ్చన్నపేట ఎమ్మెస్పీ మండల కమిటీఅధ్యక్షులుగా వేచరేణి వెంకటేష్ మాదిగఅధికార ప్రతినిధికర్రె శ్రీనివాస్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి యాదగిరి మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులు వేచారని వెంకటేష్ మాదిగ మరియు శ్రీపతి ప్రశాంత్ మాదిగలు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపితే కృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని వర్గీకరణ అమలుపరిచే వరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎ లాంటి నిర్ణయాలు తీసుకున్న తమ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తామని తెలిపారు.

## అంగన్వాడీ టీచర్స్ కు అన్యాయం చేసిన ప్రభుత్వం

### స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత

మన సాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం లో రెండురోజులు ట్రైనింగ్ ఇచ్చి ,మెటీరియల్ అన్ని అప్పచెప్పి ఫస్టు తారీకు నుంచి కులగణన మొదలు పెట్టాలని ఆదేశాలు జారీ చేస్తే , ఇంటింటికి వెళ్లి కుటుంబ యజమాని పేరు వ్రాసి వారి ఇంటికి స్టిక్కర్స్ కూడా అంటించడం జరిగింది ఒక్కొక టీచర్ 40 నుంచి 50 ఇండ్లవరకు స్టిక్కర్స్ అంటించడం జరిగింది . సాయత్రం 7 గంటలకు స్థానిక కార్యదర్శిలు ఫోన్ చేసి సర్వే ఆపేయండి మీకు ఇచ్చిన మెటీరియల్ వాపస్ ఇచ్చేయండి స్కూల్ టీచర్స్ చేస్తారట పైనుండి వచ్చింది అని చెప్పారు. 10.000 రూ. సర్వే చేసినందుకు ఇస్తారు అని చెప్పారు ఎట్టి చాకిరీకి అయితే మేము పనికొస్తాము, డబ్బులు ఇచ్చేది అయితే స్కూల్ టీచర్స్ చేయాలి ఇకనుంచి ప్రభుత్వం ఏ పని చెప్పిన మనము చేయవద్దు, అనే నిర్ణయానికి వచ్చి స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి.ఎల్. ఓ డ్యూటీకి కుడా ఎవరం చేయవద్దు,అనే విషయాన్ని కూడా వెల్లడించారు. గ్రామంలో అవగాహన ఉన్న మమ్మల్లి కాదని ప్రభుత్వ టీచర్స్ కి ఇవ్వటం మాకు తీవ్ర అన్యాయం చెయ్యటం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిఅరుణ, కె,భారతి , నాగమణి, అరుణకుమారి,విజయ, సుశీల, నాగమణి , రత్నకుమారి, సాహితి, విజయలక్ష్మి, అరుణ, అన్నపూర్ణ,కరుణ, దీప్తి, తదితరులు పాల్గొన్నారులి



## జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఈరోజు కొత్తగూడెం కోల్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్లబ్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయంలి గారు, వారు మాట్లాడుతూ కుల గణన కార్యక్రమం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి. రాష్ట్రంలో చేపట్టబోయే ఈ కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలవబోతుంది అని ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు కీలకంగా తీసుకోవాలి రాహుల్ గాంధీ గారు సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు అని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ గారు కుల గణన పై స్పష్టమైన ప్రకటన చేశారు అని అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే గారు కుల గణన చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు కుల గణన పై సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. దీనికి పార్టీ సంపూర్ణంగా అండగా నిలబడి కార్యక్రమాలు చేపట్టాలి గణన పై పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమానికిజిల్లా అధ్యక్షుడు పోదేం వీరయ్య. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, అశ్వరావుపేట ఎమ్మెల్యే, ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాల లక్ష్మీనారాయణ, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, జిల్లా మహిళా దేవి,జిల్లాలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మణుగూరు గ్రీస్ మిషన్ హై స్కూల్లో విషాదం

మన సాక్షి గొంతుక / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

స్కూల్ గోడలపై ఉన్న జెండాలను తొలగిస్తుండగా సర్వీస్ వైర్ కు తగిలి విద్యుత్ షాక్ తో ఇద్దరు వాచ్మెన్లు మృతిమృతి చెందిన వ్యక్తులు మణుగూరు మున్సిపాలిటీ శివలింగాపురం కాళీమాత ఏరియా కు చెందిన ఉపేందర్,రత్న సంఘటన స్థలానికి చేరుకున్న మణుగూరు సీఐ ఎస్ సతీష్ కుమార్

